# గిరులు.. తరులు.. దాటేస్తూ..

హిమసీమల్లో ఊయలూగుతున్నట్టుండే సిమ్లాలో పర్యాటక ఆకర్షణలు ఎన్నో! అందులో ఒకటి టాయ్ ట్రైన్. 1903లో మొదలైన ఈ రైలు పరుగులు నేటికీ కొనసాగుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా నుంచి హర్యానాలోని కాల్కా వరకు ఉన్న ఈ 96 కిలోమీటర్ల రైల్వేలైన్ యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది. గిరులు దాటుతూ.. తరులు చూపుతూ.. తీగలను ఊపుతూ.. తుషారంలో సాగే విహారం ఓ అద్భుతం. కాల్కా దగ్గర సముద్రమట్టానికి 656 మీటర్ల ఎత్తులో మొదలయ్యే టాయ్ ట్రైన్ సిమ్లా చేరుకునేసరికి 102 సొరంగాలు దాటుకొని.. 2,276 మీటర్ల ఎత్తుకు చేరుకుంటుంది. ప్రయాణికుల ఆనందం కూడా అదే స్థాయిలో పెరుగుతుంది.

